Sakshi Dt 16/07/16.

# మెట్రోకు విదేశీ బృందం ప్రశంస



ఎన్వీఎస్‌రెడ్డితో భేటీ అయిన విదేశీప్రతినిధులు

సాక్షి, సిటీబ్యూరో: నగర మెట్రో ప్రాజెక్టు విశిష్టతలను విదేశీ ప్రతినిధి బృందం ప్రశంసించింది. రష్యా, ఈజిప్టు, బంగ్లాదేశ్, మారిషస్, కెన్యా, ఘనా, ఆఫ్గనిస్తాన్, బురుండి, భూటాన్, టాంజానియా తదితర దేశాలకు చెందిన 25 మంది ఉన్నతాధికారుల బృందం శుక్రవారం హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. నగర మెట్రో ప్రాజెక్టు విశేషాలను ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వారికి వివరించారు. పీపీపీ విధానంలో చేపట్టిన నగర మెట్రో ప్రాజెక్టుకు ఎదురైన బాలారిష్టాలను... వాటిని అధిగమించిన విధానాన్ని వారికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలైన 200 వ్యాజ్యాలలో 190 కేసుల నుంచి విముక్తి లభించినట్లు తెలిపారు. అనంతరం ప్రతినిధి బృందం నాగోల్ మెట్రో స్టేషన్, ఉప్పల్ ప్రీకాస్ట్ యార్డ్, వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న మెట్రో పనులను పరిశీలించి ప్రశంసించింది.